విదురచేఁ గొన్నాళ్లు నేరములఁ గొన్నాళ్లు
మదిమిచేఁ గొన్నాళ్లు మోసపోయి
కదిసి కోరినను గతకాలంబు వచ్చునె
మది మదినె వుండి యేమరక బదుకుట గాక ॥ విమి ॥

కదుఁ దనయులకుఁ గొంత కాంతలకు నొకకొంత
వెదయాసలకుఁ గొంత వెట్టిసేసి
అదరి కావలె ననిన నందు సుఖ మున్నదా
చెదక నీసేవలే సేసి బదుకుట గాక ॥ విమి ॥

ధనమువెంటాఁ దగిలి ధాన్యంబునకుఁ దగిలి
తనవారిఁ దగిలి కాతరుఁ డైవను
కనుకలిగి శ్రీవెంకటనాథ కాతువె
కొవసాగి నిన్ననే కొలిచి బదుకుట గాక. ॥ విమి ॥ 59

చి. అ. 10 రే. 6 పా. వరాళి

గాదిదెపిల్లకోమలికమె కలిగినది
వేదు[1]కపదు సంసారమె విసిగించు వెవక ॥ పల్లవి ॥

అగపదుసంపదమీఁదట నాసలు కదుఁ బుట్టు
వగ నది ధరియింప వసమె కాదయ్యా
మొగమె చూడఁగ నాపై ముదమునఁ గనుపట్టు
పొగులఁగఁ గరచెటికాట్లు పులికంబె బెట్టు ॥ గాది ॥

విదువని భోగంబులపై వేదుక కదుఁ బుట్టు
తరఁబదులంపట మైతే తలఁచనె రాదయ్యా
తొద(దిః)మెను మాఁగినపందై తే తోఁచుఁ జూచినను
వడియఁబడి గొద్దంటికి వసమె కాదెవ్వదు ॥ గాది ॥

మోవఁగ విషయంబులపై మోహము కదుఁ బుట్టు
శ్రీవెంకటనాథా అది చెప్పఁగ రాదయ్యా
ఆవలఁ జూడఁగఁ జల్లనై వుండుఁ గావి
తేవలఁ గూఁకటవేళ్ల తెగఁబారును మిగులా. ॥ గాది ॥ 60

---

1. "కదు" వ్రాసి రెండక్షరముల మధ్య "వ" విరిచించి "కవదు" గా దిద్దియున్నారు.

తొయ్యలి యెవ్వతెయైనాఁ దోకినా నవ్వేటి నీవు
యియ్యెడ నేమొక్కినాను యేవగించేవు
నెయ్యపువారిచేఁతలె నీకు వితవౌఁగాక
చయ్యన నామోహమైన చప్పనెకాదా ॥ మేలు ॥

వాదుగ నెవ్వతె గైకోకుండినా నవ్వేటి నీవు
యెదురుకొన్నా నామో మిటుచూడవు
యిదె శ్రీవెంకటనాథ యిట్టె నన్నుఁగూడి నా
మదిలోఁ బాయవైతివి మంచిదెకాదా. ॥ మేలు ॥ 5

చి. శృ. 2 రే. 1 పా.. పాడి

ఒద్దన్నఁ జలము నేసీ నోయమ్మ వీఁడు (తన)
వుద్దండా లెంతైన మానఁ డోయమ్మ వీఁడు ॥ పల్లవి ॥

యేపుమీరి నాతోడ నెగసక్కె లాడీని
వో వో వొమ్మన్న మానఁ డోయమ్మ వీఁడు
పై పై నన్నుఁ జెనకి బలిమి నేయవచ్చీనే
నోపనన్నాఁ గొంగువట్టీ నోయమ్మ వీఁడు ॥ ఒద్ద ॥

సారెకుఁ బేరఁ బిలిచి సన్నలు నేయవచ్చీని
వూరకపోయెటి నన్ను నోయమ్మ వీఁడు
నేరుపరి నంటానె విందువావి నేసుకొనీ
వోరిచిన నెరఁగఁడు వోయమ్మ వీఁడు ॥ ఒద్ద ॥

యేలుకొన్నవానివలె నెవ్వరుంటా నెరఁగఁడు
వోలవేయవచ్చీ నాపై నోయమ్మ వీఁడు
నాలికాఁడు శ్రీవెంకటనాథుఁడు నన్ను నిట్టె
వోలివెట్టకె కూడె నోయమ్మ వీఁడు. ॥ ఒద్ద ॥ 6

చి. శృ. 2 రే. 2 పా. శంకరాభరణం

చాలుఁ జాలు నే నెరంగనా నాఁడు వాఁడె
అలరి నీసుద్దు లెల్ల నన్నేఁ గంటిని ॥ పల్లవి ॥

| సంకీర్తన | | రాగము | | సంకీర్తన సంఖ్య. |
|---|---|---|---|---|
| ఇన్నాళ్లదా యేఁడ | .... | నాదరామక్రియ | .... | 109 |
| ఇన్నియు నేమి సేయుఁగా | .... | ముఖారి | .... | 12 |
| ఇరు మొనసూది వని | .... | కాంబోది | .... | 56 |
| ఈదేర వలచితే | .... | సామంతం | .... | 75 |
| ఉపదేశ మిచ్చెఁగా | .... | ముఖారి | ... | 116 |
| ఎంచి మీచుట్టరికము | ... | శంకరాభరణం | .... | 43 |
| ఎంత నేరుపరివి | .... | భైరవి | .... | 94 |
| ఎంత సేసినాను | .... | పాడి | .... | 10 |
| ఎందరి నూరె యెవ్వరి | .... | కేదారగౌళ | .... | 48 |
| ఎందు కెంపుకు గడించీ | .... | ఆహిరి | .... | 39 |
| ఎక్కడి పరాకుసనో | .... | ముఖారి | .... | 74 |
| ఎటువంటి దొర వైతి | .... | వరాళి | .... | 91 |
| ఎటువంటివాఁడె | .... | హిజ్జిజి | .... | 15 |
| ఎట్టకేల కిదేలరా | ... | వరాళి | .... | 1 |
| ఎత్తూ నౌరా గలది | .... | నాదరామక్రియ | .... | 95 |
| ఎన్నఁడయ్యా నీ | .... | దేసాళం | .... | 85 |
| ఏఁటి కీఁక నాకు | .... | శంకరాభరణం | .... | 65 |
| ఏమి మందు గదె | .... | దేసాళం | .... | 108 |
| ఏలరా కృష్ణుఁడా | | బౌళి | .... | 59 |
| ఒక్కరి నౌ నన నేల | .... | దేసాళం | .... | 78 |
| ఒగ్గాలివాఁడు గదె | .... | శంకరాభరణం | .... | 115 |
| ఒద్దన్నఁ జలము సేసీ | .... | పాడి | .... | 6 |
| ఔనయా మే తెరిఁగిన | .... | సాళంగనాట | .... | 98 |
| కన్నెపడుచుతో నేమి | .... | శుద్ధదేశి | .... | 93 |
| కలితె నానతీవయ్యా | .... | దేసాళం | .... | 52 |

